

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక


రంగారెడ్డి


సోమవారం | నవంబర్ 20 2023 | www.navatelangana.com

రేవంత్‌కు ఎదురుగాలి!

కొడంగల్‌లో గెలుపు కష్టమే ?

- రోడ్ షోకు ప్రజా ఆదరణ కరువు
- రోడ్ షోలో జన సమీకరణపై మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి గుస్సా
- సీఎం కావాలంటే.. ముందు ఎమ్మెల్యేగా గెలవాలని చురక
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో
- రేవంత్ గతంలో చేసింది శూన్యమే అని ప్రజల్లో భావన
- ప్రజలకు అందుబాటులో ఉండడని మరో ఆరోపణ







' రేవంత్ వస్తే ప్రజలు సభకు రారా.. రేవంత్ కంటే.. వరి పొలాలు ముఖ్యమా..? ప్రచారానికి ఎవరూ రాలేదు.. ఈ మందికి నేను రావడం అవసరమా..? రేవంత్‌ను సీఎం చేయాలని అంటున్నారు.. అసలు ముఖ్యమంత్రి కావాలంటే ముందు ఎమ్మెల్యే కావాలి కాదా..?' ఈ మాటలు అన్నది ఎవరో కాదు కొడంగల్‌లో కాంగ్రెస్‌కు గుండెకాయగా ఉన్న గురున్నాథ్‌రెడ్డి. ఓ గ్రామంలో సభకు హాజరైన ఆయన ప్రచారానికి ప్రజలు రాకపోవడంతో స్థానిక నేతలపై గుస్సా అయ్యాడు. ఈ ఒక్క ఘటన చాలు కొడంగల్‌లో కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవడానికి.. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో రేవంత్‌పై ఎన్నో ఆశలు పెట్టుకుంది. కానీ అసలుకే ఎసరు వచ్చేలా ఉంది. కొడంగల్‌లోనే రేవంత్ గెలిచే పరిస్థితులు కనిపించడం లేదు. తాజా పరిస్థితులు గమనిస్తే ఈ విషయం స్పష్టం అవుతుంది. ఎవరైనా 'ఇంటా గెలిచి.. రచ్చ గెలవాలి' అంటారు.. కానీ రేవంత్ ఇంట్లనే ఓడిపోయే ప్రమాదం ఉంది. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి గట్టెక్కేడం గాలిలో దీపం లాంటిదన్న చర్చ స్థానికంగా జరుగుతోంది.

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

సాయుధ రైతాంగ పోరాట వారసత్వం మాది



- ఇబ్రహీంపట్నంలో ఎర్రజెండా ఎగురవేస్తాం
- నియోజకవర్గంలో భూములు పంచిన చరిత్ర సీపీఐ(ఎం)దే..
- పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహరావు
- నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యం
- పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్య

వార్త మెయిన్ పేజీలో...

సిక్కుల సంక్షేమానికి సీఎం కృషి

- చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి
- అత్తాపూర్ సిక్ చావానీలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు మద్దతుగా ప్రచారం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ వారు అన్నిరంగాల్లో రాణించడానికి విశేషంగా కృషి చేశారని చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మద్దతుగా అత్తాపూర్ సిక్ చావానీలో ఎంపీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిక్ చావానీలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పేదలకు పట్టాల విషయంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపించి 118 జీవో ద్వారా సిక్కుల స్థలాలను రెగ్యులరైజ్ చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పుడు సిక్కులందరూ తమ ఓటును బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్‌కు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రజల మనిషిని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ఆయన ముందు వరుసలో ఉంటారని తెలిపారు. సిక్కుల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారని, ఇప్పుడు ఆయన రుణం తీర్చుకునే అవకాశం సిక్కు ప్రజలకు వచ్చిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ప్రజల దగ్గరకు వచ్చి ఓటు అడిగే నైతిక అర్హత కూడా లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుడు చెప్పే మోసపూరిత మాటలను ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన అన్నారు.

అత్తాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు :

డివిజన్ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సమక్షంలో

మిగతా 2లో...

రాష్ట్రంలో అవినీతి పరిపాలన రాజ్యమేలుతుంది

- కాళేశ్వరం కేసీఆర్‌కు ఏటీఎం
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఉత్తమాటే..
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా
- చేవెళ్లలో ప్రజా సంకల్ప సభ



వార్త మెయిన్ పేజీలో...

అభివృద్ధికి పట్టం కట్టండి

- కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టాలి - ముదిరాజుల ఆత్మగౌరవ భవనం త్వరలో నిర్మాణం - పండుగల సాయన్న విగ్రహాన్ని తాండూరులో ఏర్పాటు చేస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి - రోహిత్‌రెడ్డికే ముదిరాజుల మద్దతు
- ముదిరాజ్ సంఘం నాయకులు - తాండూర్‌లో అత్మీయ సమ్మేళనం

2లో...



గాంధీ విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు



నవతెలంగాణ-మియాపూర్

రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, మరోసారి కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటు జరగాలని ఆదివారం మియాపూర్ కల్వరీ టెంపుల్‌లో శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావుతో కలిసి మంత్రి కేటీఆర్ ఉదయకాలపు ఆరాధనలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కల్వరీ టెంపుల్ అధినేత బ్రదర్ సతీష్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. దేవుడి ఆశీర్వాదం, ప్రజల సహకారంతో ఈ ఎన్నికల్లో మరోసారి బీఆర్‌ఎస్ గెలుస్తుందని, అన్ని సంఘాలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రజలంతా బీఆర్‌ఎస్ వెంట ఉన్నారని అన్నారు. శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని, కూకట్ పల్లిలో కృష్ణారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని క్రైస్తవ సమాజాన్ని కేటీఆర్ కోరారు.

బీఆర్‌ఎస్ గెలుపు శేరిలింగంపల్లి ప్రగతికి మెట్లు

- మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



నవతెలంగాణ-మియాపూర్

బీఆర్‌ఎస్ గెలుపు శేరిలింగంపల్లి ప్రగతికి మెట్లు అని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన డివిజన్ పరిధిలోని మయూరినగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. మరోసారి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నారాయణరావు, రామరాజు, కిషోర్, ప్రవీణ్‌రెడ్డి, సోమేశ్వర్ రెడ్డి, హరి, ఫ్రాన్సిస్‌రెడ్డి,ప్రేమ్, గోపాల్‌రెడ్డి, సుబ్బా రాజు, జాంగీర్ , విష్ణు, రమేష్ బాబు, వెంకట్‌రెడ్డి, ఈశ్వరరావు, వినోద్, కృష్ణ, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి మువ్వా సత్యనారాయణ



నవతెలంగాణ-మియాపూర్

బీజేపీ శేరిలింగంపల్లి టికెట్ ఆశించి భంగపడ్డ బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు మొవ్వ సత్యనారాయణ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీతో కలిసి ప్రగతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో తన అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపుకోసం శాయశక్తుల కృషి చేస్తామని సత్యనారాయణ తెలిపారు. ప్రతీ కార్యకర్త కష్టపడి పనిచేసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆరేకపూడి గాంధీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రేవంత్‌కు ఎదురుగాలి..!

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కొడంగల్ నియోజకవర్గం గెలుపును కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీనికి కారణం ఇక్కడ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పోటీ చేయడమే. కానీ ఆ స్థాయిలో గెలుపు కోసం కాంగ్రెస్ ప్రజలను కూడగట్టడంలో వెనకబడింది. ఈ ప్రాంతం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రేవంత్‌రెడ్డి బరిలో నిలిచారు. 2018 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ నుంచి రేవంత్‌రెడ్డి బరిలో నిలిచి బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ చేతిలో సుమారు 10 వేల ఓట్ల తేడతో ఓటమి చెందారు. 2018లో అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఓటమి చెందడంతో అనంతరం జరిగిన ఎంపీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసి గెలిచారు. అప్పటి నుంచి రేవంత్ ఈ ప్రాంతానికి దూరమయ్యారు. అయితే రెండు అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి టీడీపీ అభ్యర్థిగా వరుసగా 2009, 2014 రెండు దఫాలు ఈ ప్రాంతంలో విజయం సాధించారు. ఆ రెండు పర్యాయాలు కొడంగల్‌లో చేసిన అభివృద్ధి శూన్యం. అందుకే రేవంత్ పాలనపై విసుగు చెందిన ప్రజలు 2018లో అతన్ని ఓడించారు. ఈ ఐదేండ్ల కాలంలో కొడంగల్ నియోజకవర్గ ప్రజలను పట్టించుకోకపోవడంతో రేవంత్‌రెడ్డికి ఈ ప్రాంతంలో ఆదరణ కరువైంది. అయితే కాంగ్రెస్‌లో ఈ గ్యాప్‌ను పూడ్చడానికి ఈ ప్రాంతంలో ఐదు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన గుర్నాథ్‌రెడ్డిని బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. దాంతో కాంగ్రెస్‌లో కొంత జోష్ పెరిగింది. ఇక కాంగ్రెస్‌కు కొడంగల్‌లో తిరుగు ఉండదని అందరూ భావించారు. దానికి తోడు కొడంగల్ నుంచి పోటీ చేస్తున్న రేవంత్‌రెడ్డి సీఎం అభ్యర్థి అన్న ప్రచారం కూడా తెరమీదికి రావడంతో స్థానిక నేతలు మరింత ఉత్సాహం పొందారు. కానీ ఇటీవల కాంగ్రెస్‌లో జరిగిన రాజకీయ సమీకరణాలతో ఒక్కసారిగా ఆ పార్టీ గ్రాఫ్ తగ్గింది..

గురున్నాథ్ గుస్సా..

కొడంగల్‌లో కాంగ్రెస్‌కు వెన్నుముకైన గుర్నాథ్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి వ్యవహార శైలిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల నియోజకవర్గంలోని పలు మండలాల్లో రేవంత్‌రెడ్డి రోడ్ షోలు నిర్వహించారు. ఈ రోడ్ షోలకు జనాలు అంతంతే వచ్చారు. దాంతో పార్టీ శ్రేణుల్లో కొంత నిరాశ నెలకొంది. ఇదిలా ఉంటే దౌల్తాబాద్‌లో నిర్వహించిన రోడ్ షోలో ప్రచార రథంపైనే బీఆర్ఎస్ వైస్ ఎంపీపీని కాంగ్రెస్ మండల నాయకుడు తిట్టాడు. వైస్ ఎంపీపీ సతీమణి ప్రచార వేదిక మీదికి వచ్చి రేవంత్ విషయాన్ని చెప్పింది. దాంతో కాంగ్రెస్ నాయకుడికి, ఆమెకి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే గురున్నాథ్‌రెడ్డి జోక్యం చేసుకుని క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దు మణిగింది. కానీ ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. రేవంత్ అక్కడ ఉండడం.. ఈ ఘటన జరగడంతో ప్రజల్లో చర్చ జరిగింది.

ఇదిలా ఉంటే ఓ గ్రామంలో జరిగిన ఘటన కాంగ్రెస్‌కు ప్రజల్లో ఉన్న ఆదరణను తేటతెల్లం చూస్తోంది. ఓ గ్రామానికి గురున్నాథ్‌రెడ్డి ప్రచారానికి వెళ్లారు. ఆ ప్రచారానికి ప్రజల రాలేదు. దాంతో ఆయన స్థానిక నేతలపై ఆగ్రహానికి గురయ్యారు. 'ఈ మందికి నేను రావడం అవసరమా..' అని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అలాగే 'రేవంత్‌ను సీఎం చేయాలని అంటున్నారు.. అసలు సీఎం కావాలంటే ముందు ఎమ్మెల్యేగా గెలవాలి కాదా' అని గురున్నాథ్‌రెడ్డి చురకలు అంటించారు. ఈ వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీన్ని బట్టి చూస్తే కొడంగల్‌లో కాంగ్రెస్ పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

సామాన్యులకు చిక్కని రేవంత్‌రెడ్డి

రేవంత్‌రెడ్డిపై మొదటి నుంచి ఉన్న పెద్ద ఆరోపణ.. సామాన్యులకు అందుబాటులో ఉండడు.. కనీసం కలిసి తమ సమస్యలు చెప్పుకోవడానికి కూడా అవకాశం ఇవ్వడని స్థానికంగా ఉన్న ఆరోపణ. దీనిని కప్పి పుచ్చుకోవడానికి కొంత ప్రయ్నతం చేసినా ఫలితం లేకుండా పోయింది. ఎన్నికల సమయంలో వచ్చిన వ్యక్తి మళ్లీ ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి ఉంది. కొంత మంది వారి అనుయాయులతో వ్యవహారం నడిపిస్తారని ఆ పార్టీ శ్రేణులే చెబుతున్నారు. దీనిని బట్టి చూస్తే.. రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ అభిమానుల నుంచి కూడా ప్రమాదం పొంచి ఉన్నట్టు తెలుస్తోంది. ఈ పరిస్థితులను చూస్తే కొడంగల్‌లో రేవంత్‌ది మేకపోతు గాంభీర్యమే అని స్పష్టం అవుతోంది. ఈ సారి కూడా రేవంత్‌కు గత ఫలితాలే పునరావృతం అవుతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

సిక్కుల సంక్షేమానికి సీఎం కృషి

(మొదటి పేజీ తరువాయి)



బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజల స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీల్లో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకూ తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వనం శ్రీరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు మిద్దెల సురేందర్ రెడ్డి, సురేష్‌రెడ్డి, బాల పోచయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రచారం



నవతెలంగాణ-చందానగర్

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్, హుడా కాలనీలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హరీష్, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, శేఖర్‌గౌడ్, రామకృష్ణాగౌడ్, ధాత్రినాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి





నవతెలంగాణ-తాండూరు

తాండూరు గడ్డ ముదిరాజుల అడ్డాగా మాండమే కాకుండా రాజకీయాలనే శాసించే బలమైన సామాజిక వర్గంగా ప్రతిష్టాత్మకంగా నిలిచిందని, తాండూర్‌లో అభివృద్ధికి పట్టం కట్టండని తాండూరు బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 15వేల మందితో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర, జిల్లాల నాయకులు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. రోహిత్‌రెడ్డికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ముదిరాజుల అభ్యున్నతికి పెద్దపీట వేసిందన్నారు. తన చివరి రక్తపు బొట్టు వరకు తాండూరు ముదిరాజుల సంక్షేమానికి పాటుపడతానన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా బీసీ ఇంటిగ్రేటడ్ భవనాన్ని సాధించుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో ఉన్న చేపలు చెరువులు ఆ గ్రామానికి చెందిన ముదిరాజులకే సొంతమని తెలిపారు. తాండూరు నియోజకవర్గంలో త్వరలో 40 చెరువులను నూత నంగా ఏర్పాటు చేయనున్నమన్నారు. యువతకు టూవీలర్లు, ఫోర్ వీలర్లు ఇచ్చి వారికి ఉపాధి అం దించిన ఘనత కూడా సీఎం కేసీఆర్‌దే అన్నారు. తాం డూరు గడ్డలో పుట్టిన తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటున్నానన్నారు. లోకల్ ఎవరు, నాన్ లోకల్ ఎవరో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ జిమ్మిక్కులను చూసి మోసపోయే పరిస్థితి లేదన్నారు. తాండూరు టిక్కెట్ బయటి వాళ్లకు అమ్ముకున్న వ్యక్తి రేవంత్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. తాండూరులో కుట్ర రాజకీయాలు జరుగుతున్నాయన్నారు. 30 సంవత్సరాలుగా కొనసాగిన దుకాణానికి ఐదేండ్ల నుంచి తాళం వేశామన్నారు. ఆ దుకాణాన్ని మళ్లీ తెలుసుకునేం దుకు కుట్రలు చేస్తున్నారన్నారు. తాండూరులో ఒక్క సేవా కార్యక్రమం, ఒక్క మొక్క నాటనోడు తాం డూరుకు సంబంధం లేనోడు ఓటు అడగడం హస్యస్పందనంగా పటాన్‌చెరులో నీలం మధుకు, మహబూబ్‌నగర్‌లో ఎర్రం శేఖర్‌కు టికెట్లు ఇవ్వకుండా అధిక డబ్బులు ఇచ్చిన వారికి టికెట్లు అమ్ముకున్నారన్నారు. ఐదు సంవత్సరాలు తాండూరులో రమేష్ మహారాజ్‌తో పార్టీ కార్యక్రమాలు సేవలు చేయించుకొని తీరా తాండూర్‌తో సంబంధంలేని పరిగి వ్యక్తికి తాండూరు టికెట్‌ను అమ్ముకున్నారన్నారు. తాండూర్ తో సంబంధం లేని వ్యక్తులకు జరగబోయే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. తాండూర్‌లో ముదిరాజ్ భవనంతోపాటు పండుగల సాయన్న విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.కృష్ణయ్య కుమారుడు డాక్టర్ అరుణ్ కుమార్, బీసీ సంఘం నియోజకవర్గ కన్వీనర్ రాజు కుమార్, లాలు ముదిరాజ్, ఆనంద్ ముదిరాజ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఓటర్లు డబ్బు ప్రాబల్య రాజకీయాలను తిప్పి కొట్టాలి







- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్
- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటెయ్యాలని సీపీఐ(ఎం) నాయకులు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-యాచారం

ప్రస్తుతం నడుస్తున్న డబ్బు ప్రాబల్య రాజకీయాలను ఓటర్లంతా తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు దుబ్బాక రాంచందర్ పిలుపునిచ్చారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని చిన్నతుండ్ల, మంతన్ గౌరెల్లి, చింతపట్ల, ధర్మన్నగూడ, మేడిపల్లి, కొత్తపల్లి, నంది వనపర్తి గ్రామాల్లో సీపీఐ (ఎం) నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా రామ్ చందర్ మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం ప్రభుత్వాలతో కొట్లాడే ఎర్రజెండాను గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఓటు వేసే ముందు తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును చూసే ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. నిరుపేదలకు ఇండు, రేషన్ కార్డులు మంజూరు చేసి, ఉచిత విద్య, నాణ్యమైన వైద్యం అందించే పార్టీలకు ఓటేయాలని కోరారు. అనంతరం సీపీఐ(ఎం) నాయకులు గ్రామాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపాలని ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ధర్మన్నగూడ సర్పంచ్ మండల బాషయ్య, శ్రీమన్నారాయణ, చల్ల నరసింహ, సత్యం, అచ్చన రమేష్, మస్కు అరుణ, జంగయ్య, శ్రీశైలం, రమేష్, బాలకృష్ణ, సత్యం పాల్గొన్నారు.

రాజుగౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు

వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్ మాతృమూర్తి శాంత దేవి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి మృత దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం రాజు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా తాండూరు పట్టణ కేంద్రంలో ముర్షద్ దర్గా అన్వర్ పాషా సతీమణి మృతి చెందింది. అయితే ఆ కుటుంబాన్ని కూడా ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యాక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. ఆదివారం మండల కేంద్రం నుంచి కాంగ్రెస్‌లో వివిధ గ్రామాల నుంచి సౌడాప్ వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కేఎల్‌ఆర్ పెద్ద కుమారుడైన అనురూపు అధ్యక్షతన, దాసర్లపల్లి, నేదునూరు, చిప్పలా పల్లి గ్రామాల నుంచి సుమారుగా 150 మంది యువత కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయ కులు అందుగుల సత్యనారాయణ, సోషల్ మీడియా అధ్యక్షులు పిరటి సిద్దేశ్వర్ గౌడ్, కందుకూరు యూత్ సభ్యులు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్, పాయూ, శ్రీను, నిరంజన్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిరాజ్ ఐక్యవేదిక సభకు తరలిన ముదిరాజ్ సంఘం నాయకులు



నవతెలంగాణ-పెద్దేముల్

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో నిర్వహించే ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక మహాసభకు ముదిరాజ్ సంఘం సభ్యులు ఆదివారం తరలివెళ్లినట్టు ముదిరాజ్ సంఘం పెద్దేముల్ మండలాధ్యక్షులు, ఖానాపూర్ ఉపసర్పంచ్ బోయిని మల్లప్ప తెలిపారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ ఉపసర్పంచ్ వెంకటయ్య, దుగ్గపూర్ ఉపసర్పంచ్ శ్రీనివాస్, మంబాపూర్ మాజీ సర్పంచ్ నారాయణ, సిద్దేశ్వర, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడోత్సవాలు

- సుభిషి ఇన్ఫ్రా ప్రతినిధి వేణుగోపాల్ రెడ్డి,
- అంకుర హెూమ్స్ ప్రతినిధి





నవతెలంగాణ-శంకర్‌పల్లి

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడానికి గ్రామీణ ప్రాంతంలో క్రీడలను నిర్వహించినట్టు సుభిషి ఇన్ఫ్రా ప్రతినిధి వేణుగోపాల్ రెడ్డి, అంకుర హెూమ్స్ ప్రతినిధి జైపాల్ రెడ్డి తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ప్రముఖ వాలీబాల్ క్రీడాకారులను 8 జట్లుగా చేసి 18,19 తేదీల్లో సీఎస్ విటల్ స్మారక ట్రస్ట్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఏవీపీ (కాన్సో క్లౌడ్స్) టీం ప్రథమ బహుమతి గెలుచుకోగా ద్వితీయ బహుమతి ఫస్ట్ ఛాయిస్ (వికాస్ వినీల్) జట్టు గెలుపొందాయి. ప్రతినిధి వేణుగోపాల్‌రెడ్డి ట్రోఫీతో పాటు లక్ష రూపాయలు అందజేశారు. ద్వితీయ బహుమతి కింద ట్రోఫీతో పాటు రూ.50 వేలు అంకుర ప్రతినిధి జైపాల్ రెడ్డి అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రథమ వాలీబాల్ క్రీడాకారుల ప్రాముఖ్యతపై వివరించారు. ఈ టోర్నమెంట్ ప్రధాన నిర్వహకులు శ్రీనివాస్ ఎలవర్తి స్నేహితుడైన సీఎస్ విట్టల్ జ్ఞాపకార్థం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌లో దక్షిణ మధ్య రైల్వే ఆర్మీ టీం, తెలంగాణ వాలీబాల్ అకాడమీ, ఎల్బీ స్టేడియం వాలీబాల్ టీమ్‌లు ఎనిమిది జట్లు పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ టోర్నమెంట్‌ను ఆబ్జయాన్ (ప్రశాంత్ దంగష్) కగ్నిసివ్ (శ్రీనివాస్ ఎలవర్తి) ఎక్సలెన్సియా (రామ్ యాచమనేని కరణ్) ప్రాపర్టీ హ్యాండ్లింగ్ (పోచం నారాయణ, గోపాల్ కంభపాటి) గతిక్ (గోపి కొడాలి) కాన్సోక్లౌడ్స్(ప్రమోద్, అజయ్ కొండపల్లి, వెంకట్ నాదెండ్ల) ఫస్ట్ ఛాయిస్ (వికాస్ కావేటి, వినీల్ కాటపల్లి) అంకురహెూమ్స్, (గంగాధర్ వల్లభనేని) వీరందరి సహకారంతో నిర్వహించినట్టు తెలిపారు. విజేతలతోపాటు ప్రత్యేకంగా బెస్ట్ అటాకర్ ,బెస్ట్ సెట్టర్, బెస్ట్ లిబేరో క్రీడాకారులకు ట్రోఫీతో పాటు రూ.పదివేలు నగదు కూడా అందజేశారు. ఈ టోర్నమెంట్‌కు రెఫరీలుగా శ్రీనాథ్‌రెడ్డి, కిరణ్ కుమారులు వ్యవహరించారు.

ఆరుట్ల చరిత్ర తెలువని క్యామ మల్లేష్ నోరు అదుపులో పెట్టుకో

- అంబేద్కర్ చౌరస్తాలో దళితులకు క్షమాపణ చెప్పాలి
- ఆరుట్ల దళిత సంఘాల నాయకులు
- అంబేద్కర్ సౌరస్తాలో నిరసన



నవతెలంగాణ-మంచాల

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ ఆరుట్ల డా. బీఆర్. అంబేద్కర్ చౌరస్తాలో దళితులకు క్షమాపణ చెప్పాలనీ ఆరుట్ల దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ శనివారం రాత్రి మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార సభలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ 'ఆరుట్లలో ఉన్న దళితులు అరాచక వాదులు, ఎడ్లను కోశారు, గడ్డి వాములు తగుల బెట్టారు, మేకలు తగుల బెట్టారు, బోరు బావుల తగుల బెట్టారు' అని దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసి, దళితులను కించపరిచే విధంగా వ్యాఖ్యానించడం సమంజసం కాదన్నారు. ఒక ఊరు గురించి మాట్లాడేటప్పుడు ఆ ఊరు చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని హితువుపలికారు. ముఖ్యంగా ఆరుట్ల గ్రామంలో దాదాపుగా 17 వేల ఎకరాల రెవెన్యూ భూమి కొంతమంది దొరల, పెత్తందారుల వద్దనే ఉండగా, భూమి కోసం, భుక్తి కోసం, పీడిత జనాల విముక్తి కోసం అలుపెరుగని భూ పోరాటాలు చేసిన కా.అనంగాళ్ళ దానయ్య అనంగాళ్ల పోచయ్యలను ఇక్కడ ఉన్న భూస్వాములు అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన ఈ క్యామ మల్లేష్‌కు తెలియదా అని ప్రశ్నించారు. ఇలాంటి దారుణ ఘటనలు ఆరోజు ఆరుట్ల పెత్తందారులు చేశారని, ఇలాంటి సంఘటనలు తెలుసుకోకుండా మాట్లాడిన క్యామ మల్లేష్ ఆరుట్ల డా. బీఆర్ అంబేద్కర్ చౌరస్తాలోనే బహిరంగగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియేడల ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనంగళ్ళ యాదయ్య, కంబాలపల్లి భాస్కర్, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండీ. సలాం, పుల్లగల్ల గోపాల్, కొండిగారి శంకరయ్య, చేమర్ల గాలయ్య, ఉదరి దర్శన్, చిమార్ల సురేష్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
సోమవారం | నవంబర్ 20 2023 | www.navatelangana.com

నేడు మంత్రి పర్యటనను విజయవంతం చేయండి

జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

నేడు కందుకూరు మండలంలో మంత్రి సబితా రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కందుకూరు మండలంలో ప్రచారం నిర్వహిస్తు న్నారనీ, ఈ కార్యాక్రమంలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి సోమవారం ఉదయం 7:00 గంటల నుంచి సరస్వతిగూడ గ్రామంలో ప్రారంభమై, అగర్మియాగూడ, లేమూరు, తిమ్మాపూర్, జబ్బార్ గూడ, బేగంపేట్, రాచులూరు, భైరగూడ, కొత్తూరు గ్రామాల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య కార్యకర్తలు నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధికి ఆకర్షితులై పలువురు చేరికలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలెయాదయ్య



నవతెలంగాణ-చేవెళ్ల

అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన 40 మంది యువకులు రావులపల్లి గ్రామ సర్పంచ్ కేసారం శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని కూడా చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారని తెలిపారు.

బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మకు ఓటేద్దాం-కారును గెలిపిద్దాం

సబితమ్మ గెలవాలని మటన్ దుకాణం వద్ద మటన్ కొట్టిన బంజారా నాయకులు ప్రవీణ్ నాయక్



నవతెలంగాణ-కందుకూరు

సమితమ్మను గెలిపించాలని సార్లరావులపల్లి గ్రామపంచాయతీ తండాలో బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మకు ఓటేద్దాం-కారును గెలిపిద్దాం అని సర్పంచ్ రజిత ప్రవీణ్ నాయక్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వ హించారు . బంజారా సేన రాష్ట్ర నాయకులు బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరామ్, మాజీ సర్పంచ్ కాస నరసింహ, గోవర్ధన్ నాయక్, బాలునాయక్, వార్డు సభ్యులు శ్రీనివాస్ నాయక్, సామ్యనాయక్, మోహన్‌లాల్, శ్రీనివాస్ నాయక్, గోపాల్‌నాయక్, రాజేష్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అనురాధ కుటుంబానికి యూటీఎఫ్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని గున్‌గల్ ప్రాథ మిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యురాలు అనురాధ భర్త బాల మల్లేష్ ఆకస్మికంగా ఆదివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న యూటీఎఫ్ నాయకులు మృతదేహంపై పూలమాలలు వేసి, నివాళ్లులర్పించారు. అనంతరం వారు ఆమెను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, కార్యదర్శి చావ రవి, నాయకులు గాలయ్య, వెంకటప్ప, జగన్నాథ్, మండల అధ్యక్షుడు నరసింహ, కిషన్, వెంకటేష్, మోతిలాల్, జంగయ్య రమేష్, కృష్ణవేణి, అలివేలు, పాల్గొన్నారు.

15 ఏండ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం

- ఇబ్రహీంపట్నంలో ఎర్రజెండా ఎగురవేస్తాం
- నియోజకవర్గంలో భూములు పంచిన ఘన చరిత్ర సీపీఐ(ఎం)దే..
- ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 15 ఏండ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అభివృద్ధి పనులు చేయడంలో పూర్తిగా విఫలమై, మంసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరడం విడ్డూ రంగా ఉందని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిప్పాయిగూడ, చిత్తాపూర్, తాళ్ళపల్లిగూడ, లింగంపల్లి, నోముల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం కలదని, ఈ ప్రాంతంలో ఎర్ర జెండా ఆధ్వర్యంలో వేలది ఎకరాల భూములను పంచిన ఘటన చరిత్ర సీపీఐ(ఎం) పార్టీకి ఉందన్నారు. టీడీపీలో గెలిచిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, అభివృద్ధి పేరుతో బీఆర్ఎస్‌లో చేరి ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భూ సమస్యలు పరి ష్కారం కావాలన్నా, కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా ప్రతి



ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్య ధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగిల్ల శ్యామ్ సుందర్, జిల్లా నాయకులు కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి, గొరెంకల నర్సింహ, కందుకూరి జగన్, మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య, లెనిన్, హాఫిజ్ పాషా, డి.మమత అజయ్‌బాస్, ఎండీ. ఫాయాస్, కాళ్ళ .జంగయ్య రైతు సంఘం నాయకులు రావుల జంగయ్య,శాఖ కార్యదర్శిలు బుర్రి సుధాకర్, జీలమోని శర్మేశ్, కాస మల్లేష్,బూరుగు శ్రీనివాస్ , మాదరమోనీ గణేష్ ,ప్రజా నాట్య మండలి కళా కారులు ,ప్రజలు తదితరులు ఉన్నారు.

నోటు, ఓటు రాజకీయాలను తిప్పి కొట్టాలి



- పేదల గొంతుక ప్రశ్నించే ఎర్రజెండాను అసెంబ్లీకి పంపాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ
- యాచారంలో మండల కమిటీ సమావేశం

నవతెలంగాణ-యాచారం

పేద ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎర్రజెండాకు అధిక ఓట్లేసి, అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ కోరారు. ఆదివారం యాచారం మండల కేంద్రంలో ఉన్న సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వ హించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో పేదల పక్షాన మాట్లాడే ఎమ్మెల్యేలు కరువయ్యారనీ, వారి సమస్యలు పట్టించుకునే వారే లేరన్నారు. గ్రామాల్లో ఉండటానికి ప్రభుత్వం నుంచి ఇండ్లు రాక, రేషన్ కార్డులు అందక, పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు. పెరి గిన నిత్యవసరాలు ధరలతో, ఉపాధి దొరకక పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు అల్లాడుతున్నాయని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పేదల సమస్యలు పరిష్కరించడంలో స్థానిక ఎమ్మెల్యే కిషన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. 15 ఏండ్ల కాలంలో స్థానిక ఎమ్మెల్యే ఎన్నడూ పేదవాళ్ల గురించి, వారి ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడలేదన్నారు. ఇప్పు డున్న బూర్జువా పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నోట్లలో ఓట్లు కొనాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని తెలిపారు. అందుకే పేద ప్రజలంతా ఐక్యతతో నోటుకు ఓటును కొనాలనే దురాలోచనను ప్రజలంతా తిప్పి కొట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్, పి అంజయ్య, మండల కమిటీ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, చందునాయక్, తావు నాయక్, సర్పంచ్ దంతుక పెద్దయ్య, అమీర్‌పేట మల్లేష్, ఎం జె వినోద్, ముచ్చర్ల లాజర్ తదితరులు పాల్గొన్నారు.



పరిగి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

పరిగి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి జి. మల్లేశం గౌడ్

నవతెలంగాణ-పూడూర్

పరిగి ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకు ఓసారి అవకాశం ఇవ్వాలని పరిగి ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి జి.మల్లేశం గౌడ్ అన్నారు. ఆదివారం పూడూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి ప్రాంత అభివృద్ధి కోసం ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. గతంలో ఏ నాయకులు కూడా అభివృద్ధి కోసం కృషి చేయలేదని అందుకే పరిగి నియోజకవర్గ అన్ని రంగాల్లో వెనుకబడి ఉందన్నారు. బీసీ సామాజికవర్గం అత్యధిక జనాభా ఉన్న ఈ ప్రాంతంలో బీసీ బిడ్డకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే నియోజకవర్గ మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. తెలంగాణలో ఉద్యోగ అవకాశాలు లేక ఎందరో ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనతో పాటు రాజు, లాలూ తదితరులు ఉన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వికారాబాద్

సోమవారం | నవంబర్ 20 2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-మర్పల్లి

ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఆదివారం బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు డి.అశోక్ ఆధ్వర్యంలో పట్లూరు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పద్మ విట్టల్, బీజేపీ నాయకులు పెద్దోళ్ల పాండు, నరేష్ బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మైనార్టీ మండలాధ్యక్షులు షపీ, పార్టీ నాయకులు అశోక్, ఉప సర్పంచ్ మోహిజ్, బీఆర్ఎస్ నాయకులు పాపయ్య, తుమ్మల మల్లేశం, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పాలన వద్దు.. బీఆర్ఎస్ పాలనే ముద్దు

- డాక్టర్ మెతుకు ఆనంద్‌కు భారీ మెజార్టీ ఖాయం
- ఎన్నికల ప్రచారంలో మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లేశం

నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌తోనే సాధ్యమని, ప్రజలు తమ ఓటును ఆయనకే వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం అన్నారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ కరెంటు కష్టాలు తప్పవని తెలిపారు. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే రైతులకు ఇబ్బందులు లేకుండా 24 గంటల కరెంటు అందిస్తుందని తెలిపారు. దీంతో పాటు కొత్త పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సిరంపురం అనంతయ్య, ఎర్ర అనంతి, కార్యకర్తలు శాంత్ కుమార్, శివకుమార్, శ్రీకాంత్, బసంత్ వెంకట్,బల్వంత్, నగేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

- రాష్ట్ర నాయకులు అనిల్ రెడ్డి, జడ్పీటీసీ నాగిరెడ్డి

నవతెలంగాణ-దోమ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేసిందని రాష్ట్ర నాయకులు అనిల్ రెడ్డి, జడ్పీటీసీ నాగిరెడ్డి అన్నారు. దోమ మండల పరిధిలోని అయినపూర్ గ్రామానికి చెందిన నాయకులు కొప్పుల అనిల్‌రెడ్డి, దోమ మండల జడ్పీటీసీ నాగారెడ్డి ఆధ్వర్యంలో అయినాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీ సరగళ్ళ మైసయ్య, వాళ్ల కుటుంబానికి సంబంధించిన దాదాపు 30 మంది కాంగ్రెస్ నుంచి ఔషణి శ్రీనివాసు, నరసింహులుకు సంబంధించిన 20 మంది, మున్వర్ అలీ అయినాపూర్ గ్రామ సర్పంచ్ గార్లపల్లి మల్లేష్, గ్రామ ఎంపీటీసీ గార్లపల్లి విజయఆంజనేయులు ఐనాపూర్ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు రుక్మయ్యగౌడ్ మైనార్టీ లీడర్ జహంగీర్ సుమారు 50 మందిని సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ మీకు ఏ విధమైన భరోసా అయినా మీకు ఇకముందు అయినా ఏమైనా పనులు ఉంటే ప్రతి పనికి నేనుంటాను అనే గ్యారెంటీ ఇచ్చి వారందరికీ భరోసా కల్పించారు. మాజీ సర్పంచ్ కు పార్టీలో సముచిత న్యాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గార్లపల్లి మల్లేషం, దోమ మండలాధ్యక్షుడు గోపాల్ గౌడ్, దోమ మండల పిఎసిఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ విజయ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి



- మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ- కుల్కచర్ల

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని ఎన్నికల సందర్భంగా మోసపూరిత మాటలు చెప్పి, అమలు కానీ హామీలు ఇచ్చే కాంగ్రెస్ ను నమ్మి మోసపోయి, గోసపడొద్దని బీఆర్ఎస్ పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కుల్కచర్ల మండలం పీరంపల్లి కాముని పల్లి, బొమ్మిరెడ్డిపల్లి, బండవెల్లిచర్ల, చేల్లాపూర్ , హన్మ నాయక్ తండా, దీప్లా నాయక్ తండా సాల్వీడ్, ఘనపూర్ , బిందెం గడ్డ తండా , ఎత్తుకాల్వతండా, బోట్యా నాయక్ తండా లలో ప్రచారం నిర్వహించారు. పలువురు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. అంతకుముందు శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాలు ఎంతో అభివద్ధి చెందుతున్నాయని, రాబోయే రోజుల్లో గ్రామాలు ఇంకా అభివద్ధి చెందాలన్నా, ప్రజల బ్రతుకులు మరాలన్నా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీకే అధికారం ఇవ్వాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే మరింత అభివద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బంగి హరికష్ణ, జెడ్పిటిసి రాందాస్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేబీ రాజు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శంకర్, పాంబండ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాములు, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు సారా శ్రీనివాస్, కొండయ్య, సునంద,సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో ప్రకాష్‌గౌడ్ గెలుపు ఖాయం

- ప్రచారం చేసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-గండిపేట్

ఎన్నికల్లో ముచ్చటగా నాలుగోసారి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించుకుంటామని గండిపేట్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నరసింహ పిలుపునిచ్చారు. ఆదివారం నార్సింగి మున్సిపాలిటీలోని ఖానాపూర్ గ్రామంలో కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ప్రజాసేవకుడిని ప్రజలకు అందుబాటులో ఉండే ప్రకాష్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ నెల 30న నిర్వహించే పోలింగ్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. రాజేంద్రనగర్, రాష్ట్రంలో బీఆర్ఎస్‌తోనే



అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, నార్సింగ్ సహకార సంఘం చైర్మన్ తోల్కట్ట కృష్ణ బిక్షపతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'ఆనంద్ గెలుపు ఖాయం'

నవతెలంగాణ-బంట్వారం

వికారాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ గెలుపు కోసం మండల పరిధిలోని మంగ్రాస్ పల్లీ బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, మరోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదిస్తే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రియాజుద్దీన్ , వీరారెడ్డి, యూత్ ప్రెసిడెంట్ నజీర్, సోషల్ మీడియా ప్రెసిడెంట్ ముస్తఫా, ఖాజా పాషా, గ్రామ నాయకులు నర్సింలు, ఏలియాజ్, నసీరొద్దిన్, నాగప్ప,



ఖాజామియా, సాయిలు, రఫీయొద్దీన్, మల్లేశం, ఫెరోజ్, శ్రీకాంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గులాబీ గెలుపును ఎవ్వరూ ఆపలేరు

- ఆరుట్ల గ్రామంలో గులాబీ మయం..
- ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ వైపే ప్రజల మొగ్గు
- ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలి : ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి





నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నంలో గులాబీ గెలుపును ఎవ్వరూ ఆపలేరనీ , ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని పీసీతండా, బండ లేమూర్, చెన్న రెడ్డి గూడ, ఆరుట్ల గ్రామాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు, ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటు, సంక్షేమ పథకాలు అమలు చేసి, దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టారని తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతోనే ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం రావడం, ఇబ్రహీంపట్నంలో గులాబీ జెండా ఎగువేయడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, దండెం రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్, ఎంపీపీ జటోత నర్మదాలచ్చిరాం, పీఏసీఎస్ చైర్మన్ బుస్సు పుల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాత్రోత్ బహదూర్, మాజీ మార్కెట్ కమిటీ, మాజీ వైస్ చైర్మన్ దండేటికార్ రవి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ మొద్దు సికిందర్ రెడ్డి, నాయకులు చింతక్రింది చక్రపాణి, మాజీ ఎంపీపీ మంకు ఇందిరా, మార్కెట్ కమిటీ డైరక్టర్ ఎండీ. జానీ పాషా, నాయకులు కందాల శ్రీశైలం, చిందం రఘుపతి, నూతన గంటి శేఖర్ , చిందం రఘుపతి, బీఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన గంట విజయ్, ఎసీసెల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నల్ల ప్రభాకర్, మంకు వినోద్ కుమార్, పీసీతండా సర్పంచ్ మేఘవత రాజు నాయక్ , ఆరుట్ల గ్రామ అధ్యక్ష ,కార్యదర్శులు పున్నము రాము, బైకని మహేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

- జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి

నవతెలంగాణ-షాబాద్

తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండల కేంద్రంతో పాటు రుద్రారం గ్రామానికి చెందిన ఆయా పార్టీలకు చెందిన నాయకులు జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య మచ్చలేని నాయకుడిగా పేరుతెచ్చుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి వస్తున్నారన్నారు. యాదన్న ఎమ్మెల్యేగా మూడవ సారి గెలవడం ఖాయమన్నారు. యాదయ్య నాయకత్వంలో చేవెళ్ల నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో చందన్‌వెల్లి, సీతారాంపూర్ ఇండస్ట్రీయల్ పార్కులు ఏర్పాటు చేసి ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. నిస్వార్థ నాయకుడు అభివృద్ధి ప్రదాత కాలె యాదయ్యకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కోరారు.కార్యక్రమంలో యాదిరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్, సత్య నారాయణ, బాల్జ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య



నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే, ఎమ్మెల్యేగా తనకు మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం శంకర్‌పల్లి మండలంలోని పొద్దుటూరు, టంగుటూరు, ఖాజా గూడా, ఎలవర్తి, చందిప్ప, ఎర్రవగూడ, కొత్తపల్లి, మాసానిగుడా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. చేవెళ్ల ప్రజలు మరొకసారి ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదిస్తే, నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్ రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, పార్టీ మండలాధ్యక్షులు గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాపారావు, వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, పొద్దుటూరు సర్పంచ్ ఏనుగు నర్సింహారెడ్డి, ఎంపీటీసీ ప్రవళిక వెంకట్ రెడ్డి, గాజుల గూడా సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పరవేద సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్, ఎంపీటీసీ వెంకటరెడ్డి, ఎరవగూడ సర్పంచ్ శ్రీకాంత్, కొత్తపల్లి సర్పంచ్ శాంత చెన్నయ్య, ఎంపీటీసీ శోభా, సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులే ఎమ్మెల్యేను మళ్లీ గెలిపిస్తాయి

- 55 ఏండ్లలో కాంగ్రెస్ చేసిందేమి లేదు
- బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై. నర్సింలు



నవతెలంగాణ-పెద్దేముల్

ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారనీ, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులే రెండోసారి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని గెలిపిస్తాయని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు డివై. ప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తాగు, సాగు, నీటితో పాటు విద్యుత్ కష్టాలు పడ్డామని గుర్తు చేశారు.బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు బంగారు భవిష్యత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రంగయ్య, మాజీ సర్పంచ్ కిషన్‌రావు, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మామిళ్ల వెంకటయ్య, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ బంగ్లా రఘు. వార్డు సభ్యులు సత్తార్ ఖాన్, పార్టీ సీనియర్ నేతలు పర్యాద రవికాంత్, మేరాజ్, విఠల్,శశి కుమార్, మహేష్ గౌడ్, వెంకట్, సిహెచ్ వెంకట్, నర్సింలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

ఇందిరమ్మ రాజ్యం రావాలంటే, ప్రజలందరూ కాంగ్రెస్‌ను గెలిపించాలని కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి ఆమెన భీంభరత్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని జన్వాడ, శంకర్‌పల్లి మున్సిపల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. ఎన్నికలలో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ శంకర్‌పల్లి మండలాధ్యక్షుడు కొండకల్ జనార్దన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి, జన్వాడ మాజీ ఎంపీటీసీ మైసయ్య, మైనార్టీల మండల అధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, నాయకులు బలవంత రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సింగపురం సుధాకర్ రెడ్డి, నసిరుద్దీన్, శశికాంత్, ఎజాస్, తౌఫిక్,సర్తాజ్, బచ్చ గొల్ల శ్రీశైలం, సింగపురం రామచందర్, పల్లె శంకర్‌పల్లి కృష్ణారెడ్డి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

- టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి



నవతెలంగాణ-షాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రక టించిన ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందని టీపీసీసీ కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారంటీల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు నెలకు రూ.2500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500 లకే వంట గ్యాస్ అంజేస్తామన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి యేటా రైతులకు ఎకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, వరి పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం చొప్పున అందజేయనున్నట్టు వెల్లడించారు. యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ ఇంటర్‌నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ గెలుపుతోనే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సరైన న్యాయం జరుగుతోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను తప్పకుండా నెరవేర్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, నాయకులు సుభాష్‌రెడ్డి, పెంటారెడ్డి, యాదయ్య జంగయ్య, శేఖర్, తల్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి







నవతెలంగాణ-తాండూరు

ప్రజల ఆశీర్వాదంతో తాండూరులో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 6,22 వ వార్డులో ఆమె ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మళ్లీ అందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తాండూరు ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాల పాలన చేస్తున్న ప్రభుత్వాలను ఓడించాలి



- జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి

నవతెలంగాణ-ఆమనగల్

అబద్ధాల నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాలను ఓడించాలని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక ఆధ్వర్యంలో కొనసాగుతున్న జాగో తెలంగాణ బస్సు యాత్ర ఆదివారం ఆమనగల్ పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలోని రాజీవ్ చౌక్ వద్ద జరిగిన కార్నర్ సభలో జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేల కోట్ల కుంభకోణాలతో కేసీఆర్ కుటుంబం తన్నుకు పోయిందని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యా వైద్యం ఉపాధి రంగాలు నిరాదరణకు గురై నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు అందలేదన్నారు. రైతు బంధు రైతులకు కాని రైతుల జేబులు నింపుతుందన్నారు. అక్టోబర్ 28న ప్రారంభమైన బస్సు ఈ నెల 28 వరకు కొనసాగుతుందని, నెల రోజుల పాటు కొనసాగుతున్న ఈ చైతన్య యాత్ర రాష్ట్రంలోని అన్ని ప్రధాన పట్టణాలలో, నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్నట్టు వారు చెప్పుకొచ్చారు. అనంతరం వెల్దండ మండలానికి బస్సుయాత్ర బయలు దేరింది. కార్యక్రమంలో ప్రొఫెసర్లు లక్ష్మీ నారాయణ, పద్మజా షా, వినాయక్ రెడ్డి, వైనాల గోవర్ధన్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రామకృష్ణ, కల్పన, నిర్మల, సంధ్య, సౌజన్య, గౌస్, బాలు, రాము, సారన్న, వినయ్, దుబ్బ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.




6 గ్యారంటీలతో ప్రజల జీవితాల్లో వెలుగులు

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్
- కడ్తాల్ మండలంలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ మండలంలోని గోవిందాయిపల్లి తాండా, వాసుదేవ్ పూర్, నేరేళ్ళ కుంట, చెన్నారం, రాజీవ్‌నగర్, బాలాజీ నగర్, కాద్య తాండాలలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ వాగ్దానాలకు మోసపోకుండా కాంగ్రెస్‌కు అండగా నిలవాలని వారు ఓటర్లను వేడుకున్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో అమలు చేసే సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల వారు లబ్ధిపొందుతారని వారు చెప్పుకొచ్చారు. ప్రచారంలో భాగంగా పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ గిరిజన భాషలో మాట్లాడి కాంగ్రెస్‌కు అండగా నిలవాలని కోరారు. వాసుదేవ్‌పూర్ లో పూరి గుడిసెలో నివాసం ఉంటున్న చెంచు రాములు కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాములు లాంటి ఎందరో నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల సాకారం అవుతుందని వారు హామీ ఇచ్చారు. అంతకు ముందు హైదరాబాద్‌లోని నాయక్ నివాస్ నగర్‌లో నివాసం ఉండే కల్వకుర్తి ప్రాంత ఓటర్లు శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ కు మద్దతు పలికారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, సర్పంచ్లు శంకర్, రాములు, నరేందర్ నాయక్, సీనియర్ నాయకులు హన్మా నాయక్, భాస్కర్ రెడ్డి, వేణు పంతులు, యాదగిరి రెడ్డి, జహంగీర్ అలి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




షాద్‌నగర్ అభివృద్ధి అంజయ్యతోనే సాధ్యం

- పెద్ద ఎత్తున్న ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-షాద్‌నగర్

షాద్‌నగర్ అసెంబ్లీ ఎమ్మెల్యేగా అంజయ్య గెలుపు ఖాయమని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు నీరాజనం పలుకుతున్నారని తెలిపారు. 9 ఏండ్లుగా అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గడిచిన 9 ఏండ్లలో షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే కష్టాలు తప్పవని తెలిపారు. మళ్లీ కరెంటు కష్టాలు మొదలు అవుతాయని తెలిపారు. అదే బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే 24 గంటల కరెంటుతో పాటు, కొత్త పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు చేరవేస్తామని తెలిపారు. గత ఎన్నికల్లో చెప్పిన హామీల కంటే ప్రకటించిన హామీలతో పాటు, కొత్త పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసినట్టు తెలిపారు. అభివృద్ధికి మరోసారి పట్టం కట్టాలని కోరారు.

నేడు మర్పల్లి మండలంలో ఎమ్మెల్యే ఆనంద్ పర్యటన

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



నవతెలంగాణ-మర్పల్లి

మండల పరిధిలోని కొంషెట్‌పల్లి, మొగిలి గుండ్ల, పట్లూర్, ఘనపూర్ గ్రామాల్లో సోమవారం జరిగే ఎన్నికల ప్రచారంలో ఉదయం 7గంటల నుండి 11 గంటల వరకు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొంటారని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



మద్యం పట్టివేత

నవతెలంగాణ-నవాబుపేట

అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.21 వేల విలువ గల మద్యాన్ని ఆదివారం పట్టుకున్నట్టు ఎస్సై భరత్ భూషణ్ తెలిపారు. ఎన్నికల నిబంధనలకు మించి డబ్బులను మద్యాన్ని తరలించినట్టు పట్టుబడితే వాటిని సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగిస్తామని తెలిపారు. మండల పరిధిలోని మైతాఫ్ ఖాన్‌గూడలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లో ఆదివారం రూ. 21 వేల విలువగల మద్యాన్ని తీసుకెళ్తుండగా తనిఖీల్లో భాగంగా పట్టుకున్నట్టు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్టు తెలిపారు.

'చేవెళ్లలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం'

నవతెలంగాణ-శంకరపల్లి



చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గౌడిచర్ల వెంకటేష్ అన్నారు. ఆదివారం శంకర్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో ఎమ్మెల్యే కాలె యాదయ్యను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు. జన్వాడ గ్రామంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కంటే అత్యధిక మెజార్టీ ఇవ్వడానికి జన్వాడ గ్రామ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.



మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మర్పల్లి



మండల కేంద్రంలోని దుర్గమ్మ టెంపుల్ సమీపంలోని కాలనీలో నీరు లీకేజీ కావడంతో నీరు వృథా అవుతున్న పట్టించుకునే వారు లేరని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల నుంచి ఈ సమస్య ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని వాపోయారు. దీంతో నీరు వృథాగా పోతుందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

నవతెలంగాణ-బంట్వారం



ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపు ఖాయం

- దామస్తపూర్ బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మర్పల్లి

వికారాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ గెలపు ఖాయమని దామస్తపూర్ బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే ఆనంద్ గెలుపు కోసం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని కేసీఆర్ పథకాలతో ప్రజలంతా బీఆర్ఎస్‌ను గెలిపించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-గండిపేట్

ఖానాపూర్ గ్రామంలో గ్రామ దేవత అయిన పోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు నిర్వహించారు. ఆదివారం నార్సింగి మున్సిపాలిటీలోని ఖానాపూర్ గ్రామంలో పోచమ్మ తల్లి మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్తులందరూ అమ్మవారికి బోనాలను సమర్పించారు. బోనాలను అందంగా అలంకరించి డప్పుదరువులతో అమ్మవారికి ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించారు. పసుపు బియ్యము పట్టు వస్త్రాలను సమర్పిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు తలారి మల్లేష్ రామేశ్వరం నరసింహ గండయ్య లక్ష్మీనారాయణ నరేందర్ కన్నయ్య గారి వెంకటేష్, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి భారీ వలసలు

- ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన జూకల్ నాయకులు

నవతెలంగాణ-శంషాబాద్

మండల పరిధిలోని జూకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన వార్డు సభ్యుల తోపాటు సుమారు 50 మంది నాయకులు ఆదివారం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి ప్రకాష్‌గౌడ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ తమ పార్టీ అధికారంలోకి వస్తుందన్న విషయం ప్రజల స్పందన చూస్తే తెలుస్తుందన్నారు. పార్టీలో చేరిన అందరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కె. చంద్రా రెడ్డి, నీరటి రాజు ముదిరాజ్, సీనియర్ నాయకులు కోడూరు సత్యానందం, మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







మాయ మాటలు నమ్మొద్దు



- కాంగ్రెస్‌కు ఓటేసి మోసపోవద్దు
- సంక్షేమం కొనసాగాలంటే కారు రావాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కాంగ్రెస్ నాయకుల మాయ మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేస్తే అభివృద్ధి మరింత జరుగుతుందని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. జాజోనిబావి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్, దండుమైలారం, నెర్రపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమం మరింత కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మూడవసారి మళ్లీ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ గెలుపొందిన నాటి నుండి చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నియోజకవర్గంలో రూ.2931 కోట్లతో అభివృద్ధి చేసినట్టు వివరించారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారు. రేషన్ కార్డున్న ప్రతీ నిరుపేద కుంటుంబాలకు సన్నబియ్యం పంపిణి చేస్తామన్నారు. ప్రతీ నిరుపేద కుంటుంబానికి రూ. 5లక్షల బీమా పథకం అందజేస్తామని తెలిపారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ధరణిని రద్దు చేస్తారన్నారు. ధరణి లేకపోతే రైతుబంధు, రైతు బీమా డబ్బులు వచ్చే పరిస్థితి ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలు పెరుగుతాయన్నారు. 24 గంటల విద్యుత్ అందజేసి వ్యవసాయానికి సానుకూలంగా మార్చమన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యుత్ కోతలు విధిస్తామని ఆ పార్టీ నేతనే ప్రకటిస్తుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికే కర్ణాటకలో ఉచిత విద్యుత్ అనే పేరుతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు గంటలు కూడా ఇవ్వడం లేదని ఆ రాష్ట్ర మంత్రులే చెబుతున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వకుండా ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ తీగల కృష్ణారెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపెష్, ఆయా గ్రామాల సర్పంచులు చెరుకూరి అండాలు గిరి, బల్వంత్ రెడ్డి, రవనమోని మల్లీశ్వరి జంగయ్య ఎంపీటీసీలు చెరుకూరి మంగా రవీందర్, జ్యోతి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు బుగ్గరాములు, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బండ్లగూడలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసిన పనులు తిరిగి ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఆదివారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ 7వ వార్డులో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. మళ్లీ అధికారంలోకి వస్తే చేసే పనులను వివరించారు. 9 ఏండ్లుగా చేసిన అభివృద్ధి పనులను చూసి మళ్లీ గెలిపించాలని కోరారు. ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.







సీపీఐ(ఎం) గెలుపునకు విస్తృత ప్రచారం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) గెలుపునకు సీపీఐ(ఎం) విస్తృత ప్రచారం చేస్తున్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్యను గెలిపించాలని ఇబ్రహీంపట్నం కేంద్రంలో గాంధీనగర్‌లో ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గాంధీనగర్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని యాదన్నకు గణ స్వాగతం పలికారు. కేవీపీఎస్ ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామిల్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్ష ప్రజాతంత్ర శక్తులు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో 19 స్థానాల్లో సీపీఐ(ఎం) పోటీ చేస్తుందన్నారు. ఈ స్థానాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికులు, పేదలు, బలహీన వర్గాల కోసం సీపీఐ(ఎం) నిరంతరం ఉద్యమాలు చేస్తుందన్నారు. వారి హక్కుల సాధన కోసం ప్రభుత్వాన్ని నిలదీయడానికి కమ్యూనిస్టులు అవసరమన్నారు. చట్టసభల్లో కమ్యూనిస్టులు లేకపోవడం వల్ల పాలక పక్షాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, మున్సిపల్ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష్, గాంధీనగర్ జోన్ బాధ్యులు ఏర్పుల వీరేశం, పీఎస్ఎం నాయకులు నర్సింహా, సీఐటీయూ నాయకులు కొంగర కృష్ణ, పీఎస్ఎం నాయకులు గడ్డం గణేష్, మహేందర్, కాలనీవాసులు గడ్డం సత్యనారాయణ, హనుమంతు మహేష్, శివ, రాజేష్, రాణి, శాంతమ్మ అనురాధ, శ్యామల, మున్సిపల్ నాయకురాలు షఫీ ఉన్నీసా బేగం, ముజీబ తదితరులు పాల్గొన్నారు .

యువకులు, మహిళల చైతన్యంతోనే అభివృద్ధి సాధ్యం





- యువకులు, మహిళల చేరికలతో బీఆర్ఎస్ మరింత దృఢత్వం
- ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

బీఆర్ఎస్ తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి వెంటే తాము ఉంటామని మహిళలు ఆదివారం పెద్ద ఎత్తున ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో మహిళలకు సముచిత స్థానం లభించిం దన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి అనునిత్యం తాండూరు నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి, తాము కూడా వారి వెంట ఉండి విజయానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా బషీరాబాద్ మండలంలోని కోర్విచెడ్ గ్రామానికి చెందిన యువకులు భారీ ఎత్తున ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరి, గులాబీ కండు వా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి ఎమ్మెల్యేగా కాలె యాదయ్య గెలవడం ఖాయం



- చెవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా కాలె యాదయ్య గెలవడం ఖాయమని చేవెళ్ల ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మార్పల్లి మాలతి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని ఊరేళ్ల, మొండివాగులోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేగా కాలె యాదయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ మిట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, సులోచన్ ఆంజనేయులుగౌడ్, గాయత్రి గోపాలకృష్ణ, రహిమాబేగం, లక్ష్మి సత్యనారయణ, కేసారం శ్రీనివాస్ యాదవ్, వెంకటయ్య, నడిమొళ్ల లావణ్యాశంకర్, నరహరి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జంగారెడ్డి, ఎంపీటీసీలు సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, ఓబీసీ సేల్ మండల అధ్యక్షుడు ఎదిరే రాములు, మండల ప్రధాన కార్యదర్శి మల్లని నరేందర్‌గౌడ్, చేవెళ్ల పట్టణ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరక్టర్ యాదగిరి, ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, కుంచం శివకుమార్, నరేందర్ రెడ్డి, నాగుల్ రెడ్డి, స్వామిగౌడ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కుమారుడి పుట్టినరోజు వేడుకలు





నవతెలంగాణ-తాండూరు

ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కుమారుడు పుట్టినరోజు వేడుకల సందడి కొనసాగింది. ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి గత ఎన్నికల నామినేషన్ దాఖలు రోజూ జన్మించి, విజయానికి సాక్షిగా నిలిచిన పైలెట్ కుమారుడు జైదేవ్ ఐదేండ్లు పూర్తి చేసుకున్నారు. తాండూరు ప్రజల ఆశీర్వాదాలతో పైలెట్ రోహిత్ రెడ్డి విజయానికి పునాది వేసిన జైదేవ్ బాబుకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తల్లిదండ్రులు విట్టల్ రెడ్డి, ప్రమోద్‌నిదేవి, కుటుంబీకులు పాల్గొన్నారు.





సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- బీఆర్ఎస్ నాయకులు బస్వాపురం అంజయ్య గౌడ్

నవతెలంగాణ-మొయినాబాద్

సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని బీఆర్ఎస్ నాయకులు బసవపురం అంజయ్య గౌడ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని నక్కలపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో గ్రామ నాయ కులు పర్యటిస్తూ బీఆర్ఎస్ అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే వారికే పట్టం కడదామన్నారు. నియోజకవర్గంలో కాలె యాదయ్యనే మూడోసారి గెలవాలనీ, హ్యాట్రిక్ ఎమ్మెల్యే, హ్యాట్రిక్ సీఎంగా వారు నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో బంగారు తెలంగాణ కావాలంటే కారుగుర్తుకు ఓటేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కందుకూరులో గడపగడపకూ బీజేపీ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-కందుకూరు

యువ నాయకుడు బీసీ బాంధవుడు బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌కు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గోవా ఎమ్మెల్యే కేదార్ నాయక్ అన్నారు. ఆదివారం కందుకూరు మండల కేంద్రం, కందుకూరు గ్రామంలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనీ, ఆ పార్టీ మండలాధ్యక్షులు అనేగౌని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారం చేశారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు సమిష్టి కృషితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మంద జ్యోతి పాండు, కందుకూరు మండలం ఎన్నికల ఇన్‌చార్జి తేరటి లక్ష్మణ్ ముదిరాజ్, సహ ఇన్‌చార్జి సాద మల్లారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు సురసాని ఎల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు పల్లె కృష్ణగౌడ్, బాబురావు, బేగంపేట్ ఎంపీటీసీ వరికుప్పల బాలరాజ్, సర్పంచ్ గౌర ప్రభాకర్, ముచ్చర్ల ఎంపీటీసీ బక్క మల్లేష్ ,దళిత మోర్చా రాష్ట్ర నాయకులు మంద పాండు, మండల ప్రధాన కార్యదర్శులు నిమ్మ అంజిరెడ్డి ,ఊటు మహేందర్, జిల్లా నాయకులు ఎగిరి సత్తయ్య, ఆకుల మైలారం ఎంపీటీసీ అర్చన పద్మ పాండు, గుమ్మడి వెల్లి ఎంపీటీసీ లతా బాబురావు, జిల్లా నాయకులు కొంతం జంగారెడ్డి ,బూర దిలీప్ గౌడ్, దేశం సత్తిరెడ్డి సోమరాజు వెంకటేష్, మల్లేష్, శ్రీధర్ రెడ్డి, ధార కుమార్, భాస్కర్, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు స్వాగతం

నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్లలో నిర్వహించనున్న సకల జనుల విజయ సంకల్ప బహిరంగ సభకు ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరవుతున్న సందర్భంగా ఆదివారం ఆయనకు బీజేపీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి ముందుగా కలిసి బొకే ఇచ్చి, స్వాగతం పలికారు.



పిల్లోనిగూడలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- గ్రామ కమిటీ అధ్యక్షులు జుర్కి రమేష్



నవతెలంగాణ-శంషాబాద్

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్ గౌడ్ గెలుపు కోసం మండలం పరిధిలోని పిల్లోని గూడ గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షులు జుర్కి రమేష్ ఆధ్వ ర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పదేండ్లలో చేపట్టిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల తర్వాత ఏర్పాటు చేయబోయే బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రె నరసింహ పాల్గొన్నారు.



'బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలి'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను రాజకీయ పార్టీలు మోసం చేశాయని, బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పి రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ పిలుపు నిచ్చారు. హైదరాబాద్, బషీర్‌బాగ్, దేశోద్ధారక భవన్‌లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ ముదిరాజ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ సంఘాల ఎన్నికల ప్రచార పోస్టర్‌ను నీలం వెంకటేష్, బీసీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల్లో బీసీలను గెలిపించుకోవాలన్నారు. నీలం మధుకు మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పగిదాల సుధాకర్, బీసీ మహిళ రాష్ట్ర కన్వీనర్ నాయకురాలు దీపిక, ప్రజా సమితి అధ్యక్షుడు రాజేందర్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ కృష్ణ, నల్గొండ జిల్లా అధ్యక్షులు నీలం సైదయ్య, స్వామి, ఐటవోని మల్లిఖార్జున, రాష్ట్ర నాయకులు బలరాం, ఓయు జేఏసీ మధు, మహేష్, స్వామి, నాగరాజు, కౌశిక్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం'

నవతెలం గాణ-తుర్కయంజాల్

రాష్ట్రంలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే పేదలకు సంక్షేమ పథకాలు అమలౌతాయని రగన్నగూడా మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మా రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ రగన్నగూడా పరిధిలోని ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిరెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేతరి అంజయ్య, నాయకులు చెవుల శ్రీశైలం, చెవుల వంశీ, ధనుంజయ్ గౌడ్, సురేందర్, వెంకటేష్, చెక్క పవన్, చెవుల కిట్టు, తదితరులు పాల్గొన్నారు.



మైనారిటీలను రాజకీయంగా వాడుకునేందుకు భారీ కుట్ర

- తాండూరు ప్రజల అభిమానం మరువలేనిది
- ప్రేమాభిమానాలే నన్ను గెలిపిస్తాయి
- రెండేండ్లలో తాండూరు రూపురేఖలు మార్చి చూపించా
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి
- తాండూరులో మైనార్టీల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-తాండూరు

తాండూరులో మైనారిటీలను రాజకీయంగా వాడుకునేందుకు భారీ కుట్ర జరుగుతోందని ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూర్‌లో మైనార్టీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాండూర్ డిస్ట్రిక్ట్ ఆస్పత్రికి ఐదేండ్ల క్రితం రోగులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారని కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ స్థానంలో ఉందన్నారు. సిటీ స్కాన్, ఎంఆర్ఐ, డయాలసిస్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ తదితర సౌకర్యాలు కల్పించినట్టు తెలిపారు. ఆస్పత్రిలో 250 బెడ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మాతా శిశు ఆసుపత్రి గతంలో కాగితాలకే పరిమితమైందన్నారు. నేడు అత్యధిక డెలివరీలు చేస్తూ రాష్ట్రంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు. తాండూర్ 'నాది నేను ఇక్కడే పుట్టా ఇక్కడే పెరిగా' అన్నారు. పాత తాండూర్‌లో 'బస్తి దావఖానా తెస్తానని చెప్పా, తెచ్చి చూపించా' అన్నారు. ఇందిరానగర్‌లో బస్తి దావఖానా చక్కని వైద్య సేవలందిస్తుందన్నారు. బషీరాబాద్‌లో ఆస్పత్రి తెచ్చి చూపించమన్నారు. ఐదేండ్ల క్రితం ఉన్న ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు ఎన్ని ఇప్పుడు ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయన్నారు. మైనార్టీ పాఠశాల యూనివర్సిటీని తలపిస్తుందన్నారు. ప్రతీ రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థికీ తెలంగాణ ప్రభుత్వం రూ.1,50,000 ఖర్చు చేస్తుందన్నారు. తాండూరుకు బైపాస్ తెచ్చిన ఘనత తనదే అన్నారు. 90 శాతం ఇండ్లకు మిషన్ భగీరథ కనెక్షన్లను ఇచ్చి తాగునీటిని అందిస్తున్నామన్నారు. 11 రోజులు తన కోసం కష్టపడితే ఐదేండ్లు ప్రజల కోసం పనిచేస్తానని తెలిపారు. తాండూరు ప్రజలకు గౌరవించడమే వచ్చు కానీ అవమానించడం రాదన్నారు. తాండూరు ప్రజలది అమ్ముడుపోయే మనస్తత్వం కాదన్నారు. ప్రజలు తనవైపే ఉన్నారని చెప్పారు. తాండూరు ప్రశాంతంగా ఉండాలంటే.. తాండూరు గొప్పగా అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ప్రస్తుత రాజకీయాలను జరుగుతున్న ప్రతీ మైనారిటీ సోదరుడు అర్థం చేసుకోవాలని, లేదంటే తాండూరు ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. అభివృద్ధి ఆగిపోవడంతో పాటు చిన్నాభిన్నం అవుతుందన్నారు. మైనారిటీ రాజకీయ పావులు కావద్దు, తాండూరును అభివృద్ధి చేసే పౌరులుగా ఉండాలన్నారు. '5 నిమిషాలు హిందీలో మాట్లాడు లేదా పట్టుమని పదిమంది మైనారిటీల పేర్లు చెప్పు' అనికాంగ్రెస్ అభ్యర్థికి సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్ఫ్ బోర్డు చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







అర్బన్‌రైజర్స్ టీ20 క్రికెట్ టీమ్ జెర్సీ ఆవిష్కరణ

- పాల్గొన్న హిరో వెంకటేష్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

లెజెండ్స్ లీగ్ క్రికెట్ (ఎల్ ఎల్ సీ) టోర్నమెంట్ 2023 కోసం 'అర్బన్‌రైజర్స్ హైదరాబాద్'ను అర్బన్‌రైజ్, ట్రైడెంట్ పవర్ హైదరాబాద్‌లో ప్రారంభించాయి. ఈ సందర్భంగా లెజెండ్స్ లీగ్ క్రికెట్ జెర్సీని సినీ నటుడు విక్టరీ వెంకటేష్ ఆవిష్కరించారు. మొదటి మ్యాచ్ ఈ నెల 21న ప్రారంభమవుతుందని, ఈ టోర్నమెంట్ స్టార్ స్పోర్ట్స్, డిస్నీ హాట్ స్టార్లో ప్రత్యక్ష ప్రసారం కానుందని నిర్వాహకులు తెలిపారు. స్టేడియంలో మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించవచ్చని, ఈ జట్టుకు 'మిస్టర్ ఐపీఎల్' సురేష్ రైనా నేతృత్వం వహిస్తున్నారు. మాజీ క్రికెటర్ నిఖిల్ చోప్రా కోచ్‌గా వ్యవహరించనున్నారు. లెజెండ్స్ లీగ్ క్రికెట్ ఐపీఎల్ కాకుండా దేశంలో ఉన్న ఏకైక జాతీయ టీ20 ఫార్మాట్ టోర్నమెంట్. అర్బన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో భారతీయ, అంతర్జాతీయ ఆటగాళ్లు కలరు. వీరిలో మార్టిన్ గప్టిల్, డ్వేన్ స్మిత్, పీటర్ ట్రెగో, చమర కపుగెదెరా, స్టువర్ట్ బిన్నీలతో సహా ప్రజ్ఞాన్ ఓజా, తిరుమలశెట్టి సుమన్, సుదీప్ త్యాగితో పాటు నగరానికి చెందిన వారు కూడా లైనప్‌లో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా సినీ నటుడు విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ నిఖిల్ కోచ్‌గా, రైనా కెప్టెన్‌గా, సుమన్, ప్రజ్ఞాన్‌లతో ఈ జట్టు పటిష్ఠంగా ఉందన్నారు. హార్డ్ హిట్టింగ్ బ్యాట్స్‌మెన్ పీటర్ సిక్సుల మోత మోగించనున్నారని పేర్కొన్నారు. ఎప్పుడూ నీ ఆట చూస్తూ ఉంటానన్నారు. ఆటతీరు అద్భుతంగా ఉంటుందన్నారు. పసుపు, నలుపు రంగులు పవర్, ఎనర్జీని సూచిస్తాయని చెప్పారు. లోగోలోని సైనికుడు నిబద్ధతకు చిహ్నమన్నారు. నిఖిల్ చోప్రా మాట్లాడుతూ ఈ జట్టులో భాగం కావడం హ్యాపీగా ఉందన్నారు. ఈ ఆటగాళ్లలో చాలా మందితో ఆడానన్నారు. 'అర్బన్‌రైజర్స్ హైదరాబాద్'లో భాగమైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఇది సమతుల్య జట్టన్నారు. ప్రపంచ కప్‌లో భారత జట్టు ప్రదర్శనపై మాట్లాడుతూ అద్భుతమైన రన్‌లో ఉన్నారన్నారు. బ్యాటింగ్ విభాగం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. బౌలింగ్ విభాగం కూడా పటిష్ఠంగా ఉందన్నారు. రోహిత్ జట్టును నడిపిస్తున్న తీరు అద్భుతమన్నారు. ప్రజ్ఞాన్ ఓజా మాట్లాడుతూ 38 లేదా 39 ఏళ్ల వయస్సులో క్రీడాకారుల కెరీర్ పూర్తవుతుందన్నారు. తర్వాత ఇలాంటి వేదికలు క్రికెట్‌లోకి తిరిగి రావడానికి అవకాశం ఇస్తున్నాయన్నారు. ఈ టోర్నమెంట్‌లో మా అబ్బాయిలందరినీ ప్రోత్సహించడానికి లోకల్ ఓనర్ ఉన్నందుకు సంతోషిస్తున్నానని తెలిపారు. రిటైర్మెంట్ తర్వాత క్రికెటర్ మళ్లీ ఆడాలనే తన కలను సాకారం చేసుకోవడానికి, ఆర్థికంగా బలోపేతం కావడానికి ఒక అవకాశమన్నారు.

భారత జట్టు ప్రస్తుత ప్రదర్శనపై రోహిత్ కెప్టెన్సీ అద్భుతంగా ఉందన్నారు. ద్రవిడ్ కోచింగ్ అద్భుతమన్నారు. ఈ ఇద్దరూ టీమ్‌ను హ్యాండిల్ చేసిన తీరు అమోఘమన్నారు. రాహుల్ స్వతహాగా ఆటగాడన్నారు. అత్యుత్తమ ప్రదర్శనను ప్రదర్శిస్తున్నప్పటికీ అంచనాలకు తగ్గట్టు ఉండకపోవచ్చని, కొన్నిసార్లు అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. షమీ తిరిగి వచ్చినప్పుడు ఆయన ఆటపై ఎలాంటి ప్రభావం చూపించాడో చూశామన్నారు. రోహిత్ ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛనిస్తూ.. ఆటగాళ్లకు ఓపెన్ అయ్యే అవకాశాన్ని ఇవ్వడం ద్వారా బ్యాలెన్స్ చేస్తున్నారని తెలిపారు. బౌలింగ్ విభాగం అద్భుతంగా ఉందన్నారు.